# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com  ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433  E-mail:netinijam93@gmail.com

హైదరాబాద్ ఆదివారం 28-12-2025  NETI NIZAM Telugu Daily, RNI No.52865/93 ▪ Postal No.HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-500 001.  సంపుటి :32  సంచిక:116  పేజీలు:6  వెల: రూ.1/-


**నేటి కందం- నేటికి అందం**

రుధిరపు నిప్పులు గురియుచు
వ్యధ లన్నింటిని భరించి పౌరుష మొప్పన్
ప్రధితులు దేశమును గొలువ
ప్రధాని జరిపించె వీర బాలల దినమున్ !!

(ఉత్తేజ పూర్వకంగా వీర బాలల దినమును జరిపించి ప్రధాని మోడీ బాల వీరులను సత్కరించారు)



-రాధశ్రీ
సెల్:9494481210

**చురక**

అక్రమంగా ఫోనుల
అధికారిక ట్యాపింగ్
విస్తృతంగా జరిగితేమి
విచారణ పాలపొంగు
కాళేశ్వరం అవినీతి
కేసు పడక వేస్తుంది
ఇప్పుడేమో ట్యాపింగ్
ఇళ్లు ఎక్కి కూస్తుంది



-వేల్పుల నారాయణ
9440433475

# జర్నలిస్టుల హక్కులను కాలరాస్తున్న జీవో 252 ను సవరించాలి..

## మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్..
## సమస్యలపై జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి కి వినతిపత్రం..!
## హక్కుల సాధన కోసం కదం తొక్కిన మేడ్చల్ జర్నలిస్టులు..!




మేడ్చల్ జిల్లా డిసెంబర్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచే జర్నలిస్టుల హక్కులకు భంగం కలిగించే జీఓ నెం.252ను తక్షణమే సవరించాలని టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గ బృందం బొమ్మ అమరేందర్ ఉద్దండ వెంకట్, కోల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. తెలంగాణ జర్నలిస్టు ఫోరం, టీయూడబ్ల్యూజే (ఐజచిఏ-ఊ-143) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు మేడ్చల్ జిల్లా జర్నలిస్టులతో కలిసి ఆందోళన ధర్నా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లాలోని, కుత్బుల్లాపూర్ కూకట్పల్లి,మల్కాజ్గిరి మేడ్చల్ ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,అక్రిడిటేషన్ కార్డులకోత విధించే జీవోలను, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం జర్నలిస్టుల హక్కులు, ఆత్మగౌరవాన్ని దెబ్బ తీస్తూ 252 జీవో తీసుకురావడం శోచనీయమన్నారు. లోప భూయిష్టమైన ఈ జీవో వల్ల మేడ్చల్ జిల్లా పరిధిలోని నియోజకవర్గ కేంద్రాల్లో, లక్ష జనాభా దాటిన పట్టణాల్లో అక్రిడేషన్ కార్డులకు కోత పడుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడుస్తున్నా, ఇప్పటికీ సంక్షేమ పథకాలు అమలు జరగడం లేదన్నారు. కొత్త జీవో వల్ల మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో అనేకమంది జర్నలిస్టులు అక్రిడిటేషన్లు కోల్పోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. డెస్క్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు నిలిచిపోయే ప్రమాదం ఉందన్నారు. గతంలో అమలులో ఉన్న విధానాన్ని కొనసాగించాలని, జీవో 252 జర్నలిస్టుల జీవితాలకు గొడ్డలి పెట్టులాంటిదనీ , దీని వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు.పాత జీవో 239 యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు అందించాల్సిన ఆర్టీసీ బస్ పాస్ కు సంబంధించిన స్పష్టమైన గైడ్ లైన్స్ ను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఈ సందర్భంగా బొమ్మ అమరేందర్, ఉద్దండ వెంకట్, కోల వెంకటేశ్వర్లు కోరారు.ధర్నా అనంతరం జర్నలిస్టు సమస్యలపై మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి కి వినతిపత్రం సమర్పించారు

# ఈ ముగ్గురు పేర్లు లేకుండా చేయాలని మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తోంది: పొన్నం

హుస్నాబాద్ డిసెంబర్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: దివంగత ప్రధానులు జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీలతో పాటు జాతిపిత మహాత్మా గాంధీల పేర్లు లేకుండా చేయాలని బిజెపి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లుకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. హుస్నాబాద్ లో గాంధీ చౌక్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి పొన్నం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పొన్నం మీడియాతో మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయని, మరోసారి తన నాయకుడు రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామన్నారు. దానికి బీజం తెలంగాణ నుంచే పడిందని, తెలంగాణలో ప్రజా ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నడుస్తోందన్నారు. రేపు కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా పుంజుకుని, మరోసారి కేంద్రంలో అధికారాన్ని చేపట్టి ప్రజల ఆకాంక్షలను, ఆశయాలను నెరవేరుస్తుందన్నారు.

కాంగ్రెస్ పార్టీ ప్రస్థానం కేవలం రాజకీయ చరిత్ర మాత్రమే కాదు అని, అది త్యాగం నుండి స్వప్నం వరకు, ఉద్యమం నుండి పరిపాలన వరకు సాగిన భారత ప్రజాస్వామ్య గాథ అని గుర్తు చేశారు

# నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధించాం

## -గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది సైబర్ నేరాలు 8 శాతం, మహిళలపై నేరాలు 6 శాతం మేర తగ్గాయి
## -సైబర్ నేరాల విషయంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలి
## -అధిక లాభాలు వస్తాయనే మాటలు నమ్మి మోసపోవద్దు
## - డ్రగ్ ఫ్రీ సొసైటీ కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోంది
## -నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్



హైదరాబాద్ డిసెంబర్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ఆపరేషన్ కవచ్, డ్రోన్ల వినియోగంలో మనం ముందున్నామని పోలీస్ కమిషనర్ సజ్జనార్ తెలిపారు. నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధించామన్నారు. వార్షిక నేర నివేదికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..సైబర్ నేరాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తున్నామని, ఈ ఏడాది నగరంలో నేరాలు 15 శాతం తగ్గాయని తెలియజేశారు. ఎన్ ఫోర్స్ మెంట్ విభాగం చాలా సమర్థంగా పనిచేస్తోందని, తెలంగాణలో అడుగుపెట్టేందుకు ఇతర రాష్ట్రాల గ్యాంగ్ లు భయపడుతున్నాయని సజ్జనార్ పేర్కొన్నారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది సైబర్ నేరాలు 8 శాతం, మహిళలపై నేరాలు 6 శాతం మేర తగ్గాయని అన్నారు. ఈ ఏడాది పోక్సో కేసులు కూడా బాగా తగ్గాయని, సైబర్ నేరాల విషయంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధిక లాభాలు వస్తాయనే మాటలు నమ్మి మోసపోవద్దని.. డ్రగ్ ఫ్రీ సొసైటీ కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. డ్రగ్ నియంత్రణకు మరిన్ని టీమ్ లు ఏర్పాటు చేస్తున్నామని, వచ్చే ఏడాది జోనల్ వారీగా నార్కోటిక్ టీమ్ లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. గతేడాది రేప్ కేసులు 484 నమోదైతే ఈ ఏడాది 405 కేసులు నమోదయ్యాయని, కిడ్నాప్ కేసులు గతేడాది 324 నమోదైతే ఈ ఏడాది 166కు తగ్గాయని అన్నారు. ప్రాపర్టీ వివాద కేసుల్లో కూడా 64 శాతం మేర తగ్గాయని, నేరాల్లో శిక్షలు పడిన కేసులు సంఖ్య కూడా బాగా పెరిగిందని అన్నారు. రోడ్డు ప్రమాదాల సంఖ్య 3,058 నుంచి 2,678 కి తగ్గాయని, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల సంఖ్య 20 శాతం మేర తగ్గిందని తెలిపారు. న్యూఇయర్ వేడుకల్లో జాగ్రత్తలు పాటించాలని, బహిరంగ ప్రదేశాల్లో వేడుకలు నిర్వహించాలని సూచించారు. మద్యం సేవించిన వారు బయటకు రావొద్దని సిపి సజ్జనార్ హెచ్చరిస్తున్నారు.

# కర్ణాటకలో 200కు పైగా ఇళ్లు కూల్చివేత..

బెంగళూరు,డిసెంబర్ 27:కర్ణాటకలో 200కుపైగా ఇళ్లను అధికారులు కూల్చివేశారు. దీంతో సుమారు 400 ముస్లిం కుటుంబాలు నిరాశ్రయులయ్యారు. ఉత్తరాది రాష్ట్రాల బుల్డోజర్ చర్యను ఇక్కడ అమలు చేయడంపై విమర్శలు వెల్లువెత్తాయి. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. డిసెంబర్ 22న తెల్లవారుజామున 4 గంటల సమయంలో బెంగళూరు శివారు కోగిలు గ్రామంలోని ఫకీర్ కాలనీ, వాసిం లేఅవుట్‌లోని సుమారు 200కు పైగా ఇళ్లను అధికారులు కూల్చివేశారు. బెంగళూరు సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ లిమిటెడ్ నిర్వహించిన ఈ డ్రైవ్‌లో నాలుగు జేసీబీలు వినియోగించారు. 150 మందికి పైగా పోలీసు సిబ్బందిని మోహరించారు. ఉర్దూ ప్రభుత్వ స్కూల్‌కు ఆనుకుని ఉన్న సరస్సు ప్రాంతంలోని ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఇళ్లు నిర్మించుకున్నారని కర్ణాటక ప్రభుత్వం ఆరోపించింది. ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొంది.

కాగా, వందల సంఖ్యలో ఇళ్లను కూల్చివేయడంతో సుమారు 400కు పైగా కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. వీరిలో ఎక్కువగా ముస్లిం కుటుంబాలే ఉన్నాయి. తమకు ముందస్తు నోటీసు అందలేదని, పోలీసులు బలవంతంగా తమను ఖాళీ చేయించి ఇళ్లను కూల్చివేశారని నివాసితులు ఆరోపించారు. తీవ్ర చలికాలంలో వృద్ధులు, పిల్లలతో పాటు వందలాది మంది తాత్కాలిక గుడారాల కింద తలదాచుకుంటున్నట్లు వాపోయారు.

మరోవైపు ఇళ్ల కూల్చివేతల నేపథ్యంలో కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఉత్తరాది రాష్ట్రాల్లో అమలు చేస్తున్న బుల్డోజర్ రాజ్యాన్ని ఇక్కడ అమలు చేస్తున్నారని వామపక్ష పార్టీలు మండిపడ్డాయి. కేరళ సీఎం పినరయి విజయన్ దీనిపై సీరియస్‌గా స్పందించారు. కాంగ్రెస్ పార్టీ 'మైనారిటీ వ్యతిరేక' రాజకీయాలకు పాల్పడుతున్నదని విమర్శించారు.

# అల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్ లో కరాటే గ్రేడింగ్ టెస్ట్

## -ముఖ్యఅతిథిగా పాల్గొన్న అల్ఫోర్స్ సంస్థల అధినేత డా. వి నరేందర్ రెడ్డి




కరీంనగర్, డిసెంబర్ 27: (నేటినిజం ప్రతినిధి) కరీంనగర్ జిల్లా కొత్త పల్లి మండలం అల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్లో అల్ఫోర్స్ విద్యాసంస్థలైన గోపాల్ రావు పేట, వె దిర, హుజురా బాద్, కరీంనగర్ ఈటెక్నో స్కూల్ కు చెందిన విద్యార్థులకు సీనియర్ మాస్టర్, చీఫ్ ఎగ్జామి నర్ కె. వసంత్ కుమార్ ఆధ్వర్యంలో వివిద పాఠశాలలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు కరాటే గ్రేడింగ్ టెస్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 250 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొని, పలు రకాల బెల్ట్స్ సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అల్ఫోర్స్ సంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వల్ల పిల్లలు శారీరకంగా మానసికంగా దృఢంగా వుంటారనీ, అమ్మాయిలు తమను తాము రక్షించుకోవడానికి కరాటే ఎంతగానో ఉపయోగ పడుతుంది అన్నారు. చీఫ్ ఎగ్జామినర్ కె. వసంత్ కుమార్ మాట్లాడుతూ కరాటే నేర్చుకొనుటకు ప్రోత్సహిస్తున్న తల్లితండ్రులను అభినందించారు. విద్యార్థులకు కరాటే శిక్షణ ఇప్పిస్తున్న అల్ఫోర్స్ సంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డిని అభినందించారు ఈ కార్యక్రమం లో కరాటే బ్లాక్ బెల్ట్ మహమ్మద్ వోయిజ్, రాజశేఖర్, పలువురు బ్లాక్ బెల్టులు గ్రహీతలు పాల్గొన్నారు.

# నాటి డ్రగ్స్ కేసులో ప్రముఖుల పేర్లు బయటకొచ్చాయి

హైదరాబాద్ డిసెంబర్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: నాటి డ్రగ్స్ కేసులో ప్రముఖుల పేర్లు బయటకొచ్చాయని కేంద్రమంత్రి బండిసంజయ్ తెలిపారు. మాజీ సిఎం కెసిఆర్ సభ్యులూ డ్రగ్స్ తీసుకున్నారని.. కొందరు వాంగ్మూలమిచ్చారని అన్నారు. డ్రగ్స్ కేసుపై బండి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పండగలప్పుడే డ్రగ్స్ కేసులు నమోదు చేస్తారా? అని అకున్ సభర్వాల్ ఆధ్వర్యంలో నాటి డ్రగ్స్ కేసు విచారణ ఏమైంది? అని ప్రశ్నించారు. నిందితుల వాంగ్మూలాలు, ఆడియో, వీడియోలు రికార్డు చేశారని, కుటుంబ సభ్యుల భవిష్యత్తు నాశనమౌతుందనే భయంతో కెసిఆర్ ప్రభుత్వం నాటి డ్రగ్స్ కేసును నీరు గార్చిందని విమర్శించారు.

# వైకుంఠ ద్వార దర్శనాలకు విస్తృత ఏర్పాట్లు : టీటీడీ అదనపు ఈవో



తిరుపతి, డిసెంబర్ 27: తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబర్ 30 నుంచి జనవరి 8 వరకు నిర్వహించనున్న వైకుంఠ ద్వార దర్శనాలకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విస్తృత ఏర్పాట్లు చేసినట్లు టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి తెలిపారు. శనివారం తిరుమలలోని శిలా తోరణం వద్ద దర్శన క్యూలైన్లను అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు.

క్యూలైన్లలో ఏర్పాటు చేసిన తాగునీటి కొళాయిలు, అన్న ప్రసాదం పంపిణీ, మరుగుదొడ్ల సౌకర్యాలను పరిశీలించి భక్తులతో మాట్లాడి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం అదనపు ఈవో మీడియాతో మాట్లాడుతూ వైకుంఠ ద్వార దర్శనాలు పురస్కరించుకుని ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేశామని చెప్పారు. భక్తుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని క్యూలైన్లలో పలు మార్పులు చేపట్టామని తెలిపారు. క్యూలైన్లలో భక్తులు కూర్చునే విధంగా ఏర్పాట్లు చేయడంతో పాటు, తాగునీటి సౌకర్యం, క్యూలైన్లకు అనుసంధానంగా అదనపు మరుగుదొడ్లు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు.చలికాలం కావడంతో క్యూలై న్లలోని అన్న ప్రసాదాల పంపిణీ కేంద్రాల్లో అన్న ప్రసాదాలు చల్లబడకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకునే ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా భక్తులకు తాగునీరు అందించేందుకు అదనంగా మొబైల్ వాటర్ డ్రమ్స్, మూడు మొబైల్ ఫుడ్ వ్యాన్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. భక్తుల కోసం టీటీడీ అందుబాటులో ఉంచిన సదుపాయాలను వినియోగించుకునేందుకు వివిధ భాషల్లో సూచిక బోర్డులను కూడా క్యూలైన్లలో, ముఖ్యమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేశామన్నారు.

వైకుంఠ ద్వార దర్శనాలను పురస్కరించుకుని డిసెంబర్ 28 నుంచి జనవరి 7వరకు తిరుపతి లోని భూదేవి కాంప్లెక్స్ లో భక్తులకు ఇచ్చే ఎస్ఎస్‌డీ టోకెన్ల జారీని రద్దు చేశామని అదనపు ఈవో తెలిపారు. ఈ తనిఖీల్లో అదనపు ఈవో వెంట శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, అన్న ప్రసాద విభాగం డిప్యూటీ ఈవో రాజేంద్ర, హెల్త్ డిప్యూటీ ఈవో సోమన్నారాయణ, ఈఈ శ్రీనివాసులు, డిఈ చంద్రశేఖర్, ఐటీ డిప్యూటీ జీఎం వెంకటేశ్వర్లు నాయుడు, అశ్విని ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ పాల్గొన్నారు.

# కృష్ణవేణి స్కూల్లో ఉత్తమ విద్యార్థులకు సన్మానం




వేములవాడ, డిసెంబర్ 24: వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి స్కూల్లో 2024-25 సంవత్సరంలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను శనివారం స్కూల్ యాజమాన్యం ఘనంగా సన్మానించింది.విద్యార్థినులు బొప్ప భార్గవి, కనపర్తి సింధూరి లకు తల్లిదండ్రులను కూడా గౌరవించారు. విద్యార్థి ఉన్నత చదువులకు ప్రోత్సాహంగా స్కూల్ యాజమాన్యం ల్యాప్‌టాప్‌ను బహుమతిగా అందజేశారు.కరస్పాండెంట్ సన్నిధి వెంకటకృష్ణ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు ఈ ఉత్తమ ఫలితాలు సాధించిన ఈ విద్యార్థులను ఆదర్శంగా తీసుకుని కష్టపడి చదివి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఈ విధంగా ప్రోత్సహించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి మహాసేన (మాదిగ) యూత్ విరాళం



వేములవాడ డిసెంబర్ 27 :శనివారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కనగర్తిలో పాఠశాల అభివృద్ధి లక్ష్యంగా మహాసేన (మాదిగ) యూత్ ఆధ్వర్యంలో హెడ్ మాస్టర్ వినోద్‌కుమార్ కు రూ.5,000/- విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా హెడ్ మాస్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ, "తాము చదువుకున్న పాఠశాలకు రుణం తీర్చుకోవాలనే భావనతో యువత ముందుకు రావడం ఎంతో అభినందనీయం. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు స్ఫూర్తినిస్తాయి'' అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహాసేన యూత్ సభ్యులను హెడ్ మాస్టర్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు. పాఠశాల అభివృద్ధికి ఇలాంటి సహకారం మరింత పెరగాలని వారు ఆకాంక్షించారు.

# యువభారతానికి స్ఫూర్తి ప్రదాత రతన్ టాటా

## (28 డిసెంబర్ "రతన్ టాటా" జన్మదినం సందర్భంగా)

ప్రపంచ ప్రఖ్యాత పారిశ్రామిక వేత్త, టాటా గ్రూపు/టాటా సన్స్ కంపెనీలకు 21 ఏళ్ల పాటు చైర్మన్‌గా పని చేసి, దాతృత్వానికి పెట్టింది పేరుగా నిలిచి, భారతీయులందరికీ గర్వకారణం అయిన రతన్ నవల్ టాటా 28 డిసెంబర్ 1937న సూనీ టాటా - నవల్ టాటా పుణ్య దంపతులకు ముంబాయిలో జన్మించారు. తన 10వ ఏట తల్లితండ్రులు విడిపోవడంతో నాన్నమ్మ నవల్‌భాయ్ టాటా వద్ద పెరిగారు. పాఠశాల విద్యను "చాంపియన్ స్కూల్" (ముంబయి), "జాన్ క్యానన్ స్కూల్" (ముంబాయి), "బిషప్ కాటన్ స్కూల్" (సిమ్లా)ల్లో పూర్తి చేశారు. అనంతరం 1962లో తన 17వ ఏట "కార్నెల్ యూనివర్సిటీ"లో ఆర్కిటెక్చర్‌లో బ్యాచిలర్ డిగ్రీ పొందారు. కొంత కాలం జెమ్‌షెడ్‌పూర్ టాటా ఇండస్ట్రీస్‌లో అసిస్టెంట్‌గా ఉద్యోగం చేసిన పిదప 1975లో "హార్వర్డ్ బిజినెస్ స్కూల్‌లో మేనేజ్‌మెంట్"లో మేనేజ్‌మెంట్ కోర్సును సహితం పూర్తి చేశారు.

### టాటా కంపెనీల ఎదుగుదల ప్రస్థానం:

1991లో 'టాటా సన్స్', 'టాటా గ్రూప్ కంపెనీ'లకు చైర్మన్‌గా నియమింపబడి 2012 వరకు అప్రతిహతంగా టాటా కంపెనీల రెవెన్యూను 40 రెట్లు, లాభాలను 50 రెట్లు పెంచడంలో ప్రధాన భూమిక నిర్వహించారు. తన మరణం వరకు టాటా సన్స్ అండ్ టాటా గ్రూప్ కంపెనీలకు "చైర్మన్ ఎమిరీటస్"గా కొనసాగారు. నాణ్యతకు పెట్టింది పేరుగా టాటా ఉత్పత్తులను భారతీయులకు కాకుండా ప్రపంచ మానవాళికా పరిచయం చేసిన మహోన్నత దేశభక్తిపరుడు మన రతన్ టాటా. తన నేతృత్వంలో "టెట్లీ టీ", "జాగ్వార్ లాండ్ రోవర్స్", "కోరస్" లాంటి ప్రముఖ కంపెనీలను స్వంతం చేసుకొని టాటా గ్రూపులో కలుపగలిగారు. తన జీవితకాలంలో దాదాపు 40 స్టార్ట్ అప్ కంపెనీల్లో వ్యక్తిగత నగదు, టాటా ట్రస్టుల ద్వారా పెట్టుబడులు పెట్టగలిగారు. "టాటా ఇండికా" కారు ప్రజాదరణను చూసిన పిదప దిగువ మధ్య తరగతి భారతీయుల కారు కలలను సాకారం చేయడానికి తక్కువ ధర చేసే బుల్లి 'నానో' కారును తీసుకురావడంతో పాటు ఎలక్ట్రిక్ కార్ల తయారీలో ముందు వరుసలో నిలిచారు.

దాతృత్వానికి చిరునామాగా నిలిచిన రతన్ టాటా:

విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి రంగాల్లో కోట్ల ధనాన్ని దానం చేసి తనదైన దాతృత్వ గుణాన్ని ప్రదర్శించారు. 1984లో జరిగిన సిక్కుల ఊచకోతలో సర్వస్వం కోల్పోయిన కుటుంబాలకు టాటా కంపెనీ ట్రక్కులను దానం చేయడం, కార్నెల్ యూనివర్సిటీలో భారతీయ యువత విద్యాభ్యాసానికి (ప్రతి ఏట 20 మంది) 28 మిలియన్ డాలర్ల విరాళ నిధి ఏర్పాటు, న్యూ సౌత్ వేల్స్ యూనివర్సిటీకి సురక్షిత నీటి సరఫరాకు మిలియన్ డాలర్ల విరాళం, కాలిఫోర్నియా యూనివర్సిటీలో టాటా హాల్ నిర్మాణానికి 70 మిలియన్ డాలర్ల విరాళం, హార్వర్డ్ యూనివర్సిటీలో "ఎగ్జిక్యూటివ్ సెంటర్ టాటా హాల్" నిర్మాణానికి 50 మిలియన్ డాలర్ల విరాళం, ఐఐటి ముంబాయిలో "టాటా సెంటర్ ఫర్ టెక్నాలజీ అండ్ డిజైన్" ఏర్పాటుకు రూ: 950 మిలియన్ల విరాళం, ఐఐఎస్‌సిలో "సెంటర్ ఫర్ న్యూరోసైన్స్" ఏర్పాటుకు రూ: 750 మిలియన్ల విరాళం, అమెరికాలోకి ఎంఐటీలో "టాటా సెంటర్ ఫర్ టెక్నాలజీ అండ్ డిజైన్" ఏర్పాటుకు పెద్ద మొత్తంలో నగదు విరాళం, కరోనా విపత్తు సమయంలో భారత ప్రభుత్వానికి రూ: 1500 కోట్ల విరాళం లాంటి అనేక విరాళాలను వితరణ చేసి అపర దానకర్ణుడిగా పేరు తెచ్చుకున్నారు.

### రతన్ టాటాను వరించిన ప్రధాన పురస్కారాలు :

భారత ప్రభుత్వం చేత 'పద్మ భూషన్', 'పద్మ విభూషన్' పౌర పురస్కారాలతో పాటు కాపిటలిజమ్ అవార్డు, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్/రాయల్ అకాడమీ ఆఫ్ ఇంజనీరింగ్/ఓహియో స్టేట్ యూనివర్సిటీ ఫెల్లోషిప్స్, సింగపూర్ గౌరవ పౌర పురస్కారం, బ్రిటీష్ ఆర్డర్ ఆఫ్ ఎంపైర్, ఇటలీ ఆర్డర్ ఆఫ్ మెరిట్, యేల్ యూనివర్సిటీ లీడర్‌షిప్ అవార్డు, కెనడా గ్లోబల్ ఇండియన్ అవార్డు, ఏసియన్ బిజినెస్ లీడర్ అవార్డు, జపాన్ ప్రభుత్వ ఆర్డర్ ఆఫ్ రైజింగ్ సన్ అవార్డు, రాక్‌ఫెల్లర్ జీవన సాఫల్య పురస్కారం, సాయాజీ రత్న అవార్డు, ఫ్రాన్స్ ప్రభుత్వ కమాండర్ ఆఫ్ ది లీజియన్ అవార్డు, ఆఫీసర్ ఆఫ్ ఆర్డర్ ఆఫ్ ఆస్ట్రేలియా, మహారాష్ట్ర ఉద్యోగ రత్న, అస్సాం వైభవ్ పురస్కారంతో పాటు అనేక దేశ విదేశ యూనివర్సిటీల గౌరవ డాక్టరేట్లు పొంది భారతీయుల మన్ననలు స్వంతం చేసుకున్నారు.

ఆజన్మ బ్రహ్మచారిగా అతి సాధారణ జీవితం గడిపిన రతన్ టాటాకు ముంబాయిలో ఒక చిన్న ఇల్లు, తనదైన ఒక టాటా సెడాన్ కారు ఉన్నాయి. తన 86వ ఏట 09 అక్టోబర్ 2024న వృద్ధాప్య సంబంధ వ్యాధులతో ముంబాయిలో తుది శ్వాస విడిచారు.

తన వీలునామా ద్వారా తన సంపదలో సోదర సోదరీమణులు, యువ స్నేహితుడు శాంతను నాయుడు, పెంపుడు కుక్క, వంట మనిషి, గృహ సేవకులకు వాటా కల్పించి తన మంచి మనసును రుజువు చేసుకున్నారు. వ్యాపారవేత్తగా ప్రపంచ మేటి, దాతృత్వంతో అపర దానకర్ణుడు, వ్యక్తిత్వంలో ఆణిముత్యం, జీవన ప్రస్థానంలో విలక్షణత లాంటి అత్యుత్తమ గుణాలను ప్రదర్శించిన రతన్ నావల్ టాటా చూపిన దారి మనందరికీ ఆదర్శం కావాలని, ఆయన సాధారణ జీవితం మనకు ప్రేరణ ఇవ్వాలని కోరుకుందాం. భౌతికంగా మన ముందు లేకపోయినా రతన్ టాటా నేటి యువతకు నిరంతర స్ఫూర్తిని నింపాలని కోరుకుందాం.

- ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# వలసవాద మనస్తత్వం నుండి శాశ్వతంగా విముక్తి పొందాలని భారతదేశం సంకల్పించింది: ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, డిసెంబర్ 27: న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఈరోజు జరిగిన 'వీర్ బాల్ దివస్' జాతీయ కార్యక్రమంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాని దేశవ్యాప్తంగా ఉన్న అతిథులను స్వాగతిస్తూ, హాజరైన పిల్లలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ రోజు దేశం వీర్ బాల్ దివస్ జరుపుకుంటుందని ఆయన గుర్తు చేశారు. వందేమాతరం యొక్క అందమైన ప్రదర్శనను ఆయన హైలైట్ చేశారు, ప్రదర్శనకారుల అంకితభావం మరియు కృషి స్పష్టంగా కనిపించాయని ఆయన పేర్కొన్నారు.

ఈ రోజున, భారతదేశం గర్వకారణం మరియు అజేయమైన ధైర్యం మరియు పరాక్రమానికి పరాకాష్టగా నిలిచిన ధైర్య సాహిబ్‌జాదేలను దేశం స్మరించుకుంటుందని నొక్కి చెబుతూ, ఈ సాహిబ్‌జాదేలు వయస్సు మరియు వేదిక సరిహద్దులను బద్దలు కొట్టారని, క్రూరమైన మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా శిలలా నిలబడి, మతపరమైన మతోన్మాదం మరియు ఉగ్రవాదం ఉనికిని కదిలించారని శ్రీ మోదీ పేర్కొన్నారు. ఇంతటి అద్భుతమైన గతం ఉన్న, యువతరం అటువంటి స్ఫూర్తిదాయకమైన వారసత్వాలను వారసత్వంగా పొందిన దేశం ఏదైనా సాధించగలదని ప్రధానమంత్రి నొక్కి చెప్పారు.

డిసెంబర్ 26వ తేదీ వచ్చినప్పుడల్లా, సాహిబ్‌జాదేస్ శౌర్యానికి ప్రేరణగా ప్రభుత్వం వీర్ బల్ దివస్‌ను జరుపుకోవడం ప్రారంభించిందని తాను నమ్మకంగా భావిస్తున్నానని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు. గత నాలుగు సంవత్సరాలుగా, ఈ కొత్త సంప్రదాయం సాహిబ్‌జాదేస్ స్ఫూర్తిని యువతరానికి చేరవేసిందని మరియు ధైర్యవంతులైన మరియు ప్రతిభావంతులైన యువతను నిర్మించడానికి ఒక వేదికను సృష్టించిందని ఆయన హైలైట్ చేశారు. ప్రతి సంవత్సరం దేశం కోసం వివిధ రంగాలలో అద్భుతమైన విజయాలు సాధించిన పిల్లలను ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్ తో సత్కరిస్తున్నామని, ఈ సంవత్సరం కూడా దేశవ్యాప్తంగా 20 మంది పిల్లలు ఈ అవార్డును అందుకున్నారని ప్రధానమంత్రి పేర్కొన్నారు. వారితో జరిగిన సంభాషణ గురించి ఆయన మాట్లాడుతూ, కొందరు అసాధారణ ధైర్యాన్ని ప్రదర్శించారని, కొందరు సామాజిక సేవ మరియు పర్యావరణ పరిరక్షణలో ప్రశంసనీయంగా కృషి చేశారని, కొందరు సైన్స్ మరియు టెక్నాలజీలో కొత్తదనం సాధించారని, మరికొందరు క్రీడలు, కళ మరియు సంస్కృతిలో కృషి చేశారని పేర్కొన్నారు. ఈ గౌరవం వారికి మాత్రమే కాకుండా వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు మార్గదర్శకులకు కూడా దక్కుతుందని శ్రీ మోదీ అవార్డు గ్రహీతలకు తెలియజేశారు మరియు విజేతలు మరియు వారి కుటుంబాలకు ఉజ్వల భవిష్యత్తు కోసం శుభాకాంక్షలు తెలిపారు.

వీర్ బల్ దివస్ అనేది భావోద్వేగం మరియు భక్తితో నిండిన రోజు అని నొక్కి చెబుతూ, శ్రీ మోదీ సాహిబ్‌జాదా అజిత్ సింగ్ జీ, సాహిబ్‌జాదా జుఝర్ సింగ్ జీ, సాహిబ్‌జాదా జోరావర్ సింగ్ జీ, మరియు సాహిబ్‌జాదా ఫతే సింగ్ జీలను గుర్తు చేసుకున్నారు. వారు చాలా చిన్న వయస్సులోనే తమ కాలంలోని గొప్ప శక్తిని ఎదుర్కోవలసి వచ్చింది. వారి పోరాటం భారతదేశపు ప్రాథమిక ఆలోచనలకు మరియు మతపరమైన మతోన్మాదానికి మధ్య, సత్యానికి మరియు అసత్యానికి మధ్య ఉందని ఆయన నొక్కి చెప్పారు, ఒక వైపు 10వ గురువు శ్రీ గురు గోవింద్ సింగ్ జీ నాయకత్వంలో, మరొక వైపు ఔరంగజేబు క్రూరమైన పాలన ద్వారా నడిపించబడ్డారని ఆయన నొక్కి చెప్పారు. సాహిబ్‌జాదేలు చాలా చిన్నవారైనప్పటికీ, ఔరంగజేబు భారతీయుల నైతికతను దెబ్బతీసి బలవంతంగా మతమార్పిడులకు పాల్పడాలని నిశ్చయించుకున్నాడని, తద్వారా వారిని లక్ష్యంగా చేసుకున్నాడని ప్రధాన మంత్రి గుర్తించారు. గురు గోవింద్ సింగ్ జీ సాధారణ వ్యక్తి కాదని, తపస్సు మరియు త్యాగం యొక్క స్వరూపుడని ఔరంగజేబు మరియు అతని కమాండర్లు మర్చిపోయారని, సాహిబ్‌జాదేలు ఈ వారసత్వాన్ని వారసత్వంగా పొందారని ఆయన నొక్కి చెప్పారు. మొత్తం మొఘల్ సామ్రాజ్యం యొక్క శక్తి ఉన్నప్పటికీ, నలుగురు సాహిబ్‌జాదేలలో ఒకరు కూడా చలించలేదని ఆయన ప్రకటించారు. సాహిబ్‌జాదా అజిత్ సింగ్ జీ మాటలను ప్రధానమంత్రి గుర్తు చేసుకున్నారు, అవి ఆయన ధైర్యాన్ని ప్రతిధ్వనిస్తూనే ఉన్నాయి.

# సీఎం హుందాగా వ్యవహరించాలి..

హైదరాబాద్, డిసెంబర్ 27:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన బాష మార్చుకోవాలని, స్థాయికి తగినట్లు హుందాగా వ్యవహరించాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హితవు పలికారు. శనివారం సికింద్రాబాద్ లోని తహసీల్దార్ కార్యాలయంలో 19మంది లబ్ధిదారులకు షాదీముబారక్ (15), కళ్యాణ లక్ష్మీ (4) ఆర్థిక సహాయం చెక్కులను ఆయన పంపిణీ చేశారు.



అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు ఆచరణ సాధ్యం కాని అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలు అమలు చేయకుండా వాటిని ఎగ్గొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. కల్యాణ లక్ష్మీ, షాదీము బారక్ లబ్ధిదారులకు తులం బంగారం ఇస్తామని రెండేళ్లు అవుతున్నా నేటి వరకు ఒక్కరికి కూడా తులం బంగారం ఇవ్వలేదని, ఎప్పుడు ఇస్తారని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారన్నారు. ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

మహిళలకు ప్రతినెలా అందిస్తామన్న 2500 రూపాయలు ఏమయ్యాయని, వికలాంగులకు 3వేల నుండి 6 వేలకు పెంచుతామన్న పెన్షన్ ఎప్పుడు ఇస్తారని అన్నారు. ఇందిరమ్మ ఇల్లులు ఎప్పుడు నిర్మిస్తారని పేదలు అడుగుతున్నారని వీటికి సమాధానాలు చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తొండలు వదులుతా.. పేగులు వేసుకుంటా అంటూ ముఖ్యమంత్రి అనే విషయాన్ని మర్చిపోయి మాట్లాడటం విచారకరం అన్నారు. బూతులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి స్థానానికి ఉన్న గౌరవాన్ని దిగజార్చుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా బాష మార్చుకోవాలని, మంచి పనులు చేసి ప్రజల మన్ననలను పొందారని సూచించారు.

డీ లిమిటేషన్ పేరుతో ప్రభుత్వం, అధికారులు ఇష్టానుసారంగా డివిజన్ లను ఏర్పాటు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకపోవడం బాధాకరమని అన్నారు. కమిషనర్ కు పిర్యాదు చేసినా, కౌన్సిల్ సమావేశాలలో అభ్యంతరాలు తెలిపినా పట్టించుకోలేదని విమర్శించారు. హడావుడి గా డివిజన్ లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎందుకు వచ్చిందో ఎవరికి అర్ధం కావడం లేదన్నారు. తాము అధికారంలో ఉన్నాం మా ఇష్టమొచ్చినట్లు చేస్తాం అన్నట్లుగా ప్రభుత్వ వైఖరి ఉందని విమర్శించారు.

సికింద్రాబాద్ జోనల్ ఆఫీస్ మోండా డివిజన్ పరిధిలో ఉంటే మోండా డివిజన్ ను తీసుకెళ్ళి మల్కాజ్ గిరిలో కలవడం ఏంటని ప్రశ్నించారు. విధానాలు మార్చుకోకపోతే ప్రజలు బండకేసి కొడతారని ధ్వజమెత్తారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కార్పొరేటర్ లు టి.మహేశ్వరి, దీపికా, తహసీల్దార్ పాండు నాయక్, మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, ఆకుల హరికృష్ణ, శ్రీనివాస్ గౌడ్, వెంకటేషన్ రాజు, నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, నాగులు, శ్రీహరి, ఆంజనేయులు, ప్రేమ్, శేఖర్, ఆరీఫ్, అబ్బాస్, నాగభూషణం తదితరులు ఉన్నారు.

# బీచ్ లో పడి ఓ వ్యక్తి మృతి

మచిలీపట్నం, డిసెంబర్ 27: మచిలీపట్నం మంగినపూడి బీచ్ కు చొక్కా శివ (35) అనే వ్యక్తి గురువారం రాత్రి వేటకు సముద్రంలో పడి మృతి మృతి చెంది ఉంటాడని కుటుంబ సభ్యుల తెలిపారు. మృతుడుకు ఫిట్స్ వ్యాధి ఉందని స్థానికులు అన్నారు. మృతుడిది స్వస్థలం తూర్పు గోదావరి జిల్లా ఉప్పాడ ప్రాంతమని, గత కొంతకాలంగా మంగినపూడి బీచ్ లో అద్దెకు ఉంటూ చేపలు వేటకు వెళ్తున్నాడని తెలిపారు మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వాసు పత్రికి తరలించారు. అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. కేసు విచారిస్తున్న పోలీసులు.

# నూకల రామచంద్రారెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి

మహబూబాబాద్ మహబూబాబాద్ పట్టణంలో 42.28 లక్షలతో ఏర్పాటు చేసిన దివంగత మాజీ మంత్రివర్యులు నూకల రామచంద్రారెడ్డి గారి కాంస్య విగ్రహాన్ని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. వారితో పాటు ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు, డాక్టర్ భూక్య మురళి నాయక్, పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామరెడ్డి, మాజీ ఎంపీ వినోద్ కుమార్, సీతారాం నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, బసవరాజు సారయ్య, ట్రై కార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఇన్చార్జి ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అనిల్ కుమార్, నూకల రామచంద్ర రెడ్డి కుటుంబ సభ్యులు, అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సిఎస్ఐఆర్ ల్యాబ్‌లు ఆవిష్కరణలు మరియు స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానాల ద్వారా ఆత్మనిర్భర్ భారత్‌ను నడిపిస్తున్నాయి: డాక్టర్ జితేంద్ర సింగ్



న్యూఢిల్లీ, డిసెంబర్ 27: భారతదేశ పారిశ్రామిక భాగస్వామ్యాన్ని పెంచడానికి సాంకేతిక బదిలీని వేగవంతం చేయడంపై కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) డాక్టర్ జితేంద్ర సింగ్ ఈరోజు నొక్కిచెప్పారు.

తిరుపతిలో జరిగిన సమావేశంలో చెన్నై మరియు హైదరాబాద్‌కు చెందిన ఊఎఖీ ప్రయోగశాలల శాస్త్రీయ విజయాలు మరియు సాంకేతిక సహకారాలను సమీక్షించిన మంత్రి, ఆత్మనిర్భర్ భారత్‌ను నిర్మించడానికి బలమైన పరిశ్రమ భాగస్వామ్యాలు మరియు ప్రయోగశాల పరిశోధనలను సామాజిక మరియు వాణిజ్య అనువర్తనాల్లోకి వేగంగా అనువదించడం చాలా కీలకమని అన్నారు.

దేశ శాస్త్రీయ మరియు ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి భారత ప్రభుత్వం అందించిన నిరంతర ప్రేరణ నేపథ్యంలో, ప్రయోగశాలల ఇటీవలి విజయాలను అంచనా వేయడం మరియు జాతీయ ప్రాధాన్యతలతో వాటి అమరికపై సమీక్ష సమావేశం దృష్టి సారించింది. ఊఎఖీ ప్రయోగశాలల డైరెక్టర్లు తమ కీలక విజయాలను పంచారు మరియు ప్రభావవంతమైన పరిశోధన, ఆవిష్కరణ మరియు పరిశ్రమ సహకారం కోసం భవిష్యత్తు మార్గాలను వివరించారు.సిఎస్ఆర్ ప్రయోగశాలల డైరెక్టర్లు - సిఎస్ ఆర్-సెంట్రల్ ఎలక్ట్రోకెమికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, కరైకుడి; -నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్; సిఎస్ఆర్-సెంట్రల్ లెదర్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, చెన్నై; సిఎస్ఆర్- స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ రీసెర్చ్ సెంటర్ చెన్నై; ఊఎఖీ-సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ హైదరాబాద్; మరియు సిఎస్ఆర్-ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ హైదరాబాద్ - సమావేశంలో పాల్గొని వారి కీలక విజయాలు మరియు భవిష్యత్తును వివరించారు. డైరెక్టర్ డాక్టర్ కె. రమేషా, మంత్రికి సమిష్టిగా వివరిస్తూ, ఎలక్ట్రోకెమికల్ టెక్నాలజీలు, శక్తి నిల్వ మరియు క్లీన్ ఎనర్జీలో యొక్క పనిని, సోడియం-అయాన్ బ్యాటరీలలో స్వదేశీ ప్రయత్నాలు, ఖర్చు చేసిన బ్యాటరీల నుండి లోహ పునరుద్ధరణ, గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి మరియు సంగ్రహణను హైలైట్ చేశారు; ఊఎఖీ-ఔఉఖీఎ డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్ లడఖ్‌లో భౌగోళిక భౌతిక అంతర్దృష్టులను అందించే యొక్క చొరవలను, భూ ఉష్ణ శక్తి అన్వేషణ, కీలకమైన ఖనిజాల మ్యాపింగ్ మరియు ఇండియన్ ప్లేట్ యొక్క స్ట్రెయిన్ మ్యాప్ అభివృద్ధిని, టన్నెల్ ప్రాజెక్ట్ కోసం హిమాలయన్ జియో-హజార్డ్స్ మరియు హెలిబోర్న్ సర్వేలపై మిషన్- మోడ్ కార్యక్రమాలను వివరించారు; డైరెక్టర్ డాక్టర్ పి. థానికైవేలన్, యొక్క స్వదేశీ 'భా' పాదరక్షల పరిమాణ వ్యవస్థ అభివృద్ధి, పరిశ్రమకు బదిలీ చేయబడిన అధునాతన రక్షణ చేతి తొడుగులు, భారత వైమానిక దళం కోసం టచ్-సెన్సిటివ్ గ్లోవ్‌లు, పాన్-ఇండియా నడక అధ్యయనాలు మరియు తోలు వ్యర్థాలను విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చడాన్ని వివరించారు.

ప్రేమ ఆహ్వానము సేవ
చిమ్మపూడి ఫౌండేషన్ హైదరాబాద్
(సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ)
శ్రీ చిమ్మపూడి శ్రీరామమూర్తి రచించిన
నానీల ఖజానా
గ్రంథావిష్కరణ
తేది: 28-12-2025 ఉదయం 10.00 గం॥లకు
వేదిక : డాక్టర్ కె.వి.రమణాచారి గారి (IAS Rtd.) క్యాంప్ కార్యాలయం నఫీజ్ మంజిల్, మాసబ్ ట్యాంక్, హైదరాబాద్.
ముఖ్యఅతిథి, గ్రంథావిష్కర్త
డా॥ కె.వి.రమణాచారి గారు (IAS Rtd.)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారులు, చిమ్మపూడి ఫౌండేషన్ గౌరవ సలహాదారులు
సభాధ్యక్షులు : శ్రీ దాస్యం సేనాధిపతి గారు ప్రముఖ కవి, రచయిత, విమర్శకులు
ప్రారంభోపన్యాసకులు: శ్రీ శ్రీభాష్యం యదుమోహన్ గారు యదు గ్రాఫిక్స్ & Y8 టీ.వి. చానల్ డైరెక్టర్
గౌరవ అతిథి, గ్రంథసమీక్షకులు : డా॥ వై. రామకృష్ణా రావు గారు ప్రముఖ సాహితీవేత్త
ఆత్మీయ అతిథి : డా॥ పోరెడ్డి రంగయ్య గారు అధ్యక్షులు, తేజ సాహిత్య సేవా సంస్థ
సభాసమన్వయకర్త : శ్రీ చిమ్మపూడి శ్రీరామమూర్తి గారు అధ్యక్షులు, చిమ్మపూడి ఫౌండేషన్
వందన సమర్పణ : శ్రీ చిమ్మపూడి రవికుమార్ గారు ఉపాధ్యక్షులు, చిమ్మపూడి ఫౌండేషన్
యువ కవి సమ్మేళనం
ఇందులో పాల్గొను కవులు, కవయిత్రులు :
మిద్దె సురేశ్, బి.హెచ్.ఇ.ఎల్. ప్రసాద్,జెట్టబోయిన శ్రీకాంత్, ఈదోళ్ల రేణుక, ద్యాగలి సాత్విక, దేగల వైష్ణవి, కొండా సాయి ప్రణవి, మామిడి అక్షిత, పోలగాని భాను తేజ శ్రీ.కె.పి. లక్ష్మీనరసింహ
సదా మీ సేవలో - చిమ్మపూడి ఫౌండేషన్ కార్యవర్గం

# పని ప్రదేశాల్లో భద్రత అవసరం




గుంటూరు, డిసెంబర్ 27:: పని ప్రదేశాల్లో మహిళలకు రక్షణ, భద్రత అవసరమని ఏపీ మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ అన్నారు. రాజకీయ పార్టీలు, వృత్తి పరమైన సంస్థలలో "పోష్ చట్టం" అమలు అవసరం అనే అంశంపై మహిళా కమిషన్ కార్యాలయంలో న్యాయ వాదుల సౌజన్యంతో అభిప్రాయ వ్యక్తీకరణ జరిగింది.

అనంతరం మీడియా ప్రతిని ధుల సమావేశంలో మహిళా కమిషన్ చైర్ పర్సన్ మాట్లాడుతూ..

పని ప్రదేశాల్లో మహిళల రక్షణ, భద్రతపై సుప్రీమ్ కోర్టు అనేక తీర్పులు వెలువరించిందన్నారు. చట్టం అమలులో ఇంకా పూర్తి స్థాయి శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని అన్నారు. పని ప్రదేశంలో రక్షణ లేదనే భావన ఇప్పటికీ ఉందని, ఇది రాజకీయ పార్టీలలోనూ, బార్ అసోసియేషన్ లలోను, విద్యా సంస్థలు తదితర అన్ని ప్రదేశాల్లో అమలు జరగాలని చర్చ జరిగిందన్నారు. ఈ మేరకు ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని చెప్పారు. అసంఘటిత రంగంలో పరిస్థితులు కూడా అంచనా వేయవచ్చన్నారు.

చట్టాలను ఒక్కొక్కరు ఒక్కో విధంగా విశ్లేషణ చేయడం జరుగుతుందన్నారు. లైంగిక వేధింపులు పెరుగుతున్నాయని, అయినా కేసులు తక్కువ నమోదు అవుతున్నాయని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు, బార్ అసోసియేషన్ లు కూడా వర్క్ ప్లేస్ గా వస్తుందని చెప్పారు. లైంగిక వేధింపులు పెరగటం, మహిళల రక్షణ, భద్రత అంశాలపై ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలలో పోష్ చట్టం అమలుపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని చెప్పారు.

విద్యా సంస్థలలో గుడ్ టచ్ - బ్యాడ్ టచ్, విద్యార్థుల ఆత్మహత్యలు వంటి వాటి పట్ల ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళమని, విద్యా సంస్కరణలను ప్రభుత్వం చేపట్టి అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో బాగా జరుగుతుందని అన్నారు. చిన్నతనం నుండే సరైన ఆలోచన కల్పించడం వలన లైంగిక వేధింపులు వంటి సమస్యలు ఉత్పన్నం కావని అభిప్రాయపడ్డారు. సామాజిక కళంకం కలుగుతుందనే ఆలోచనతో బయటకు చెప్పకుండా ఉండటం కూడా జరుగుతుందని చెప్పారు. కుటుంబాల్లో ఆలోచన విధానం మరాలన్నారు.

సీనియర్ న్యాయవాది రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ లైంగిక వేధింపుల నివారణకు సుప్రీం కోర్టు కొన్ని మార్గదర్శకాలు ఇచ్చిందన్నారు. మహిళా చట్టాలు దుర్వినియోగం అవుతున్నాయనే నెపంతో ఆ చట్టాలను నిర్వీర్యం చేయకూడదన్నారు. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా చట్టాలను మార్పు చేసి అమలు చేయాలని అన్నారు. పని ప్రదేశం నిర్వచనం విస్తృతం చేయాలన్నారు. రాజకీయ పార్టీలు, క్యాంటీన్, బార్ అసోసియేషన్ లు, డిజిటల్ ప్లాట్ ఫామ్ లు తదితర అన్ని ప్రదేశాలు పని ప్రదేశంగా ఉంటుందని చెప్పారు.

రాజకీయ పార్టీలు, బార్ అసోసియేషన్ లు ప్రజల కంటే దూర దృష్టి కలిగి ఉండాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. కొన్ని రాజకీయ పార్టీలు ఇప్పటికే పాటిస్తున్నాయని పేర్కొన్నారు. 20 శాతం మహిళలు న్యాయ వ్యవస్థ లో ఉన్నారని, క్రింద స్థాయి కోర్టులలో 50 శాతం వరకు ఉన్నారని తెలిపారు. పని ప్రదేశంలో మహిళలకు రక్షణపై విశ్వాసం కలిగించాలన్నారు. "చదువుకున్న వారమే, విజ్ఞాన వంతులమే" అయినా ఎందుకు వేధింపులు జరుగుతున్నాయి సమాజంలో మార్చాల్సిన అంశాలుచాలా ఉన్నాయన్నారు. పెద్ద స్థాయిలో ఉన్నవారికి కూడా వేధింపులు తప్పడం లేదని, మహిళల్లో ఉన్న పురుష ఆధిక్య ఆలోచనలు మారాలన్నారు.

ఇతర న్యాయవాదుల తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ ప్రతి ప్రదేశాన్ని పని ప్రదేశంగా గుర్తించాలని, ఎలక్ట్రానిక్ మీడియాలో ఎక్కువ ప్రసారం చేస్తే ఉపయుక్తంగా ఉంటుందని, చట్టాలు పూర్తి స్థాయిలో అమలు కావాలని, పాఠ్యాంశాల్లో భాగం చేయాలని, పని కోసం వెళ్ళే ప్రదేశం కూడా సురక్షితం కావాలని, తప్పు జరిగితే ఆధారాలు ఉండటం లేదని, ప్రత్యేక కోర్టులు ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది రాజేంద్ర ప్రసాద్ సిఫారసు చేసిన అంశాలతో కూడిన పత్రాన్ని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ కు అందజేశారు.

## జంగాలవారిగూడెంలో సీసీ కెమెరాల ఏర్పాటు

నల్గొండ, డిసెంబర్ 27: నిడమనూరు మండలంలోని జంగాలవారిగూడెంలో దాతల సహకారంతో పోలీస్ శాఖ ఆధ్వర్యం లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. శనివారం నిడమనూరు ఎస్ఐ ఉప్పు సురేశ్ నూతన సీసీ కెమెరాలను ప్రారంభించి మాట్లాడారు. కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చన్నారు. శాంతి భద్రతలను పర్యవేక్షించడంతో పటు నేరాలను కట్టడి చేసేందుకు కెమెరాలు దోహదం చేస్తాయన్నారు. కెమెరాల ఏర్పాటుకు ముందుకొచ్చిన సిరిశాల యాదగిరి, ఉప సర్పంచ్ కళ్లెం యాదయ్య, వార్డు సభ్యుడు మోతె ఎల్లయ్య పలువురు గ్రామస్తులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నర్సింహా, భాస్కర్, సోమయ్య, సహదేవ్, తిరుపతయ్య, లక్ష్మణ్, సుధాకర్ పాల్గొన్నారు.

# సాంకేతిక విజ్ఞానంతోనే దేశాభివృద్ధి..

## ఆంధ్రప్రదేశ్ స్కూల్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ తాహెరా సుల్తానా



విజయవాడ డిసెంబర్ 27: దేశం అభివృద్ధి చెందాలంటే సాంకేతిక విజ్ఞానం మరింత విస్తరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆంధ్రప్రదేశ్ స్కూల్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ తాహెరా సుల్తానా అన్నారు.

శనివారం పోరంకిలోని భాష్యం బ్లూమ్స్ స్కూల్లో స్టీమ్ ఎక్స్పో -2025 పేరిట నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనను ఆమె కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, కొత్తదనం కోసం ప్రయత్నం వారు తయారుచేసిన నమూనాల్లో స్పష్టంగా కనిపించాయన్నారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు తయారు చేసిన పలు నమూనాలు వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కృష్ణాజిల్లా భాష్యం స్కూల్ జెడ్ ఈ ఓ జోషి, ప్రిన్సిపాల్ మహాలక్ష్మి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం ఇచ్చే బాపతు కాదు మీరు: కేటీఆర్



మహబూబాబాద్, డిసెంబర్ 27:ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం ఇచ్చే బాపతు కాదని, అవసరమైతే మీ మెడల పుస్తెల తాడు ఎత్తుకపోయే రకమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. మహబూబాబాద్‌లో జరిగిన సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అడ్డిమార్ గుడ్డిదెబ్బల సీఎం అయిన రేవంత్‌రెడ్డి సంతోషంగా ఉండక.. పొద్దున లేస్తే కేసీఆర్‌ను తిట్టుడు, ఏడ్సుడు తప్ప ఇంకో పని చేస్తలేడని ఎద్దేవా చేశారు.

'అయనేదో అడ్డిమార్ గుడ్డిదెబ్బల సీఎం అయ్యిండు. అయినప్పుడు సంతోషంగా ఉండొచ్చుగదా..? తెల్లారి లేస్తే కేసీఆర్‌ను తిట్టుడు, మనమీదే ఏడుసుడు తప్ప చేసిందేం లేదు. కొన్ని రోజులు కాళేశ్వరం అంటడు. కొన్ని రోజులు ఫోన్ ట్యాపింగ్ అంటడు. కొన్ని రోజులు ఫార్ములా-ఇ అంటడు. ఎనకటికి ఎవడో ముఖం బాగలేక అద్దం పగులగొట్టుకున్నడట. రేవంత్‌రెడ్డి తీరు గూడా గట్లనే ఉన్నది. తెలంగాణ రాష్ట్రాన్ని అద్భుతంగా తీర్చిదిద్ది.. 'కట్టిన ఇళ్లు, పెట్టిన పొయ్యి' లెక్క చేతుల పెడితే ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నడు' అని కేటీఆర్ మండిపడ్డారు.

'ఆడబిడ్డలకు ఇస్తనన్న నెలకు రూ.2,500 సంగతి ఏమైందంటే.. నీ గుడ్లు పీకి గోటీలు ఆడుత అంటడు. రైతులకు ఇస్తనన్న రూ.15 వేల రైతుబంధు ఏమైందంటే.. నీ పేగులు తీసి మెడల ఏసుకుంట అంటడు. ఇసుంటి మాటలే తప్ప, పని చేసుడు చేతగాదు. అత్తకు రూ.4 వేలు అంటివి, కోడలికి రూ.2 వేలు అంటివి. నిరుద్యోగులకు రూ.4 వేల నిరుద్యోగ భృతి అంటివి. తులం బంగారం అంటివి. నీ బొంద అంటివి. ఏడబాయె ఇయ్యన్నీ' అని దుమ్మెత్తి పోశారు.

'ఈయన (సీఎం) తులం బంగారం ఇచ్చే బాపతుగాదు.. అవసరమైతే మీ మెడల పుస్తెల తాడు ఎత్తుకపోయే రకం. ఈ సంగతి నేను ఎప్పుడో చెప్పిన ఆడబిడ్డలకు. ఇయ్యాల గదే పరిస్థితి కనబడుతున్నది. ఈయన తీరుతో ప్రజలు.. 'పాలిచ్చే బర్రెను అమ్మి, తన్నే దున్నపోతును తెచ్చుకున్నం' అని బాధపడుతున్నరు. ఇప్పటికైనా గుర్తుపెట్టుకోండి. కేసీఆర్ ఎవరికి బీఫామ్ ఇస్తే వాళ్లనే గెలిపించండి.

ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ బీఫామ్ ఇచ్చిన నేతలనే గెలిపించాలె. ఎందుకంటే మీరంతా ఒక్కటే గుర్తుపెట్టుకోవాలె.. 'ఇదర్ హై కార్.. ఉదర్ సబ్ భేకార్'. కారు గుర్తు చూడాలె. ఓటెయ్యాలె. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలె' అని చెప్పారు.

# నల్లగొండ కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టుల ధర్నా



నల్లగొండ, డిసెంబర్ 27 : నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టులు శనివారం శాంతి యుత నిరసన చేపట్టారు. ప్రభుత్వం తీసుకు వచ్చిన జీఓ 252 సవరణకు డిమాండ్ చేస్తూ ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, డెస్క్, కేబుల్, ఇండిపెండెంట్ జర్నలిస్టులు భారీగా ఎత్తున నిరసన ప్రదర్శన చేపట్టారు. శాటిలైట్, కేబుల్ టీవీ ఛానల్స్ అక్రిడేషన్లలో భారీ కోతలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. 'మీడియా అక్రిడేటేషన్ కార్డు మీడియా కార్డు' రెండు కార్డుల విధానంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. రిపోర్టర్లు?డెస్క్ జర్నలిస్టుల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నమని ఆరోపించారు. జీఓ 252లో స్పష్టత లేని నిబంధనలను వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు.

పార్ట్‌టైం, ఫ్రీ లాన్స్, ఇండిపెండెంట్ జర్నలిస్టులకు జరుగుతున్న అన్యాయంపై నిరసన. చిన్న పత్రికలు, వెబ్ సైట్, డిజిటల్ మీడియా జర్నలిస్ట్ లకు న్యాయం చేయాలని, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్‌కు జర్నలిస్ట్ నాయకులు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రాన్ని ప్రభుత్వానికి పంపిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్త దీర్ఘకాలిక ఆందోళనలు చేపట్టనున్నట్లు హెచ్చరించారు. జర్నలిస్టుల హక్కుల కోసం పోరాటం టీయూడబ్ల్యూజే స్పష్టం చేసింది.

# ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో హామీల అమలుకు కృషి : సర్పంచ్ ఎర్రోళ్ల విజయ సోములు

వరంగల్,డిసెంబర్ 27:స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇచ్చిన హామీలు దశలవారీగా అమలు చేస్తున్నానని పడమటి కేశవపూర్ సర్పంచి ఎర్రోళ్ల విజయ సోములు అన్నారు. శనివారం గ్రామంలో తాగునీటి ఎద్దడి నివారణకు మూడు బోర్లు వేయగా రెండు సక్సెస్ అయ్యాయని వెల్లడించారు. ఈ సందర్భంగా ఎర్రోళ్ల విజయ సోములు మాట్లాడుతూ.. సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి పాటుపడతానని, అందులో భాగంగానే ఇచ్చిన హామీలు దశలవారీగా నెరవేరుస్తున్నానని చెప్పారు.

ప్రజలకు నీటి సౌకర్యం, వీధి దీపాల నిర్వహణ, పారిశుధ్య పనులు ప్రతీ రోజు నిర్వర్తించేలా చర్య తీసుకుంటామన్నారు. ప్రజా సమస్యలను తన సమస్యగా భావించి, వారికి అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో, గ్రామ సీనియర్ నాయకుడు చల్లా శ్రీనివాసరెడ్డి సూచనలతో ముందుకు సాగుతానని అన్నారు. ఐదేళ్లలో గ్రామ రూపురేఖలను మార్చి చూపిస్తానని ధీమా వ్యక్తం చేశారు.

ఉప సర్పంచ్ వార్డు సభ్యుల సలహాలతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథం వైపు తీసుకెళ్తానని అన్నారు. మిగిలిన హామీలు కూడా దశలవారీగా నెరవేర్చడంలో వెనకంజ వేయనని స్పష్టం చేశారు. ప్రజలకు భరోసా కార్డు కూడా ఇప్పించడం జరుగుతుందన్నారు. గ్రామ ప్రజలు ఐదేళ్లు తనకు పూర్తి సహకారం అందించాలని కోరారు. తనపై నమ్మకంతో సర్పంచిగా గెలిపించి మరింత బాధ్యత పెంచారని అన్నారు.

ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షుడు చల్లా శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ తాడెం నరేందర్, నాయకులు గ్రామ చల్లా తిరుపతి రెడ్డి, సీనియర్ నాయకులు రాజుపేట గోపాల్, వేముల మహదేవ్, హరి, వార్డు సభ్యులు యాసరేని వెంకటేష్, పడమటి కేశవాపూర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు చల్ల తిరుపతి రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రాజుపేట గోపాల్ వేముల మహదేవ్, గర్నపల్లి వేణు, గంగరబోయిన రమేష్, వేముల హరీష్, మేకల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## దైవభక్తితో మానసిక ప్రశాంతత : మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నల్గొండ, డిసెంబర్ 27:ప్రతి ఒక్కరిలో దైవభక్తి ఉన్నప్పుడే మానసిక ప్రశాంతత లభిస్తుందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శనివారం కట్టంగూర్ శ్రీసాయి మణికంఠ దేవాలయంలో అయ్యప్ప స్వామి 16వ మండల మహా పడి పూజ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన పాల్గొని అయ్యప్పస్వామికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేసి మాట్లాడారు. అయ్యప్ప మండల మహా పడి అనేది భక్తుల అంతర్గత శుద్ధికి, ఆధ్యాత్మిక ఉన్నతికి తోడ్పడే ఒక ముఖ్యమైన కార్యక్రమం అన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## రాత్రి వేళ స్కూటీపై వెళ్తున్న మహిళ.. వెంటపడి వేధించిన ముగ్గురు

బెంగళూరు,డిసెంబర్ 27: ఒక మహిళ రాత్రి వేళ స్కూటీపై ఒంటరిగా వెళ్తున్నది. మరో స్కూటీపై ఉన్న ముగ్గురు వ్యక్తులు ఆమె వెంటపడ్డారు. పలుమార్లు స్కూటీని క్రాస్ చేయడంతోపాటు కామెంట్లతో ఆమెను వేధించారు. కారులో ఉన్న వ్యక్తి రికార్డ్ చేసిన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. కర్ణాటక రాజధాని బెంగళూరులో ఈ సంఘటన జరిగింది. డిసెంబర్ 23న రాత్రి వేళ సిల్క్ బోర్డ్ రూట్ లోని రహదారిపై ఒక మహిళ ఒంటరిగా స్కూటీపై వెళ్తున్నది.

కాగా, అదే రహదారిపై స్కూటీపై వెళ్తున్న ముగ్గురు వ్యక్తులు ఆ మహిళను వెంబడించారు. పలుసార్లు ఆమె స్కూటీని క్రాస్ చేశారు. సుమారు రెండు కిలోమీటర్లకు పైగా ఆ మహిళ స్కూటీని వెంబడించి వేధించారు.

మరోవైపు ఆ వ్యక్తుల స్కూటీ వెనుక కారులో ఉన్న వ్యక్తి డ్యాష్ బోర్డుపై ఉన్న కెమెరాలో దీనిని రికార్డ్ చేశాడు. గమనించిన ఆ వ్యక్తులు తమ స్కూటీపై అక్కడి నుంచి పారిపోయారు. కారులోని వ్యక్తి ఈ వీడియో క్లిప్‌ను సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. బెంగళూరులో రాత్రి 10 గంటల లోపు మహిళ పట్ల ఇలా జరుగడంపై ఆందోళన వ్యక్తం చేశాడు. ఆ వీడియో క్లిప్‌ను పోలీసులకు ట్యాగ్ చేశాడు.

స్కూటీ నంబర్ ఆధారంగా యజమానిని గుర్తించినట్లు తెలిపారు. మహిళా రైడర్‌ను వేధించిన ముగ్గురు వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు.

## ఎంపీడీవోగా ఉద్యోగం సాధించిన పంచాయతీ కార్యదర్శికి సన్మానం

ఆదిలాబాద్, డిసెంబర్ 27: పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తూ ఎంపీడీవో గా ఉద్యోగం సాధించడం హర్షనీయామని మాజీ సర్పంచ్ రాథోడ్ సావిందర్ అన్నారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం మాన్కాపూర్ పంచాయతీ పరిధిలోని రాజుల్ గూడ గ్రామంలో ఎంపీడీవో లవ్ కుమార్ మాన్కాపూర్ పంచాయతీ కార్యదర్శి నీరజ్‌ను గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు.

ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ.. పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తు గ్రూప్ 1 పరీక్షలో ఉత్తీర్ణులై ఎంపీడీవోగా ఉద్యోగం సాధించడం గర్వకారణమని అన్నారు. నేటి యువత ఎంపీడీవోను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మాజీ సర్పంచ్ రామేశ్వర్,ఉపసర్పంచ్ రాథోడ్ గణేష్,మాజీ ఉపసర్పంచ్ రాథోడ్ గోవింద్ , గణేష్, గోవింద్, రాథోడ్ జై వంత్ రావ్, మహిళలు ఉన్నారు.

## పంచాయతీ ఎన్నికలు క్వార్టర్ ఫైనల్ మాత్రమే.. ఇంకా సెమీ ఫైనల్, ఫైనల్ ఉన్నయ్ : కేటీఆర్


మహబూబాబాద్, డిసెంబర్ 27: రాష్ట్రంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలు క్వార్టర్ ఫైనల్ మాత్రమేనని, సెమీ ఫైనల్, ఫైనల్ పోటీలు ముందుముందు ఉన్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సెమీ ఫైనల్, ఫైనల్‌లో కూడా అద్భుత ఫలితాలు సాధించాలని సూచించారు. మహబూబాబాద్‌లో సర్పంచ్‌లో సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 'బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావాలె, కేసీఆర్ మళ్లీ సీఎం కావాలె' అన్నది మనందరి కోరిక, ఈ రాష్ట్ర ప్రజల అందరి కోరిక అని చెప్పారు.

కేటీఆర్ ఏమన్నారో ఆయన మాటల్లో.. 'పంచాయతీ ఎన్నికలు క్వార్టర్ ఫైనల్ మాత్రమే. ఆ తర్వాత సెమీ ఫైనల్ ఉన్నది. ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలే సెమీఫైనల్. ఆ తర్వాత 2028 అసెంబ్లీ ఎన్నికలు ఫైనల్. ఈ అన్ని దశల్లో అద్భుత ఫలితాలు సాధిస్తూ ఫైనల్‌లో విజయం సాధించాలె.

## సామాజిక సేవలో వాలంటీర్లు ముందుండాలి

ఆదిలాబాద్, డిసెంబర్ 27:సామాజిక సేవలో జాతీయ సేవా పథకం వాలంటీర్లు ముందుండాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి బాలాజీ కాంబ్లే అన్నారు. ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం మహాగావ్ పంచాయతీ పరిధిలోని సేకు గూడ గ్రామం రైతు వేదిక పరిసర ప్రాంతాలలో వాలంటీర్లు శనివారం పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రపరిచారు.

ఈ సందర్భంగా ప్రోగ్రాం అధికారి మాట్లాడుతూ జాతీయ సేవ పథకం శీతాకాలం శిబిరాలు ప్రారంభమయ్యాయని, వారం రోజులపాటు వాలంటీర్లు పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేస్త్రం భీంబాయి, కళాశాల ప్రిన్సిపల్ వెంకట కేశవులు, మల్కు పటేల్, అధ్యాపకులు వెంకటరమణ, జలేంధర్, వాలంటరీలు ఉన్నారు.



# సింగరేణిలో మరోసారి మెడికల్ బోర్డు నిర్వహించాలి : మాజీ మంత్రి హరీశ్‌రావు



ఖమ్మం, డిసెంబర్ 27: సింగరేణిలో నవంబర్ 24, 25న జరిగిన మెడికల్ బోర్డు మరోసారి నిర్వహించాలని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవాధ్యక్షుడు కొప్పుల ఈశ్వర్ నాయకత్వంలో డైరెక్టర్ (పా) ను కలిసిన హరీశ్‌రావు అనంతరం మాట్లాడుతూ.. మారు పేర్ల సమస్యను పరిష్కరించి వారికీ న్యాయం చేయాలని సింగరేణి డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రును కోరడం జరిగిందన్నారు.

ఎప్పుడో 1998లో బంద్ పెట్టిన తండ్రీ కొడుకుల ఉద్యోగాలను 2018 నుండి కేసీఆర్ కారుణ్య నియామకాల పేరుతో తండ్రుల ఉద్యోగాలు పిల్లలకి దాదాపు 15,000 ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు.

కానీ రెండు సంవత్సరాల క్రితం ఎలక్షన్ల ముందు కార్మికుల ముందుకు కాంగ్రెస్ పార్టీ వారు వచ్చి కేసీఆర్ నెలకొక బోర్డు పెడితే తాము రెండు బోర్డులు నిర్వహిస్తామని, 250 గజాల స్థలం ఇప్పిస్తామని, రూ.30 లక్షలు వడ్డీ లేని రుణం ఇప్పిసామని, పెర్క్స్ మీద ఇన్‌కం ట్యాక్స్ రద్దు చేపిస్తామని ఇవేగాక అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రికగ్నైజేషన్లు, రీప్రజెంటేషన్ ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ యూనియన్స్ మెడికల్ బోర్డును పోగొట్టే ప్రయత్నం చేస్తు ందని, ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదని కార్మికులు ఎటు పోయినా ఎటువంటి ఇబ్బంది పడ్డా పర్లేదని తమ సొంత ప్రయోజనాల కోసమే పని చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ, ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, భూపాలపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ బడితల సమ్మయ్య, మెడికల్ బోర్డుకు సంబంధించిన బాధితులు పాల్గొన్నారు.

# బాపట్లలో యోగా సందడి

## జిల్లెల్లమూడిలో జాతీయస్థాయి యోగా చాంపియన్‌షిప్ ప్రారంభం



బాపట్ల డిసెంబర్ 27:వ్యాయామ సమాహారాల ఆధ్యాత్మిక రూపం యోగ, హిందుత్వ ఆధ్యాత్మిక సాధనలో భాగం ధ్యానం, అంత దృష్టి, పరమానద ప్రాప్తి యోగా వలనే సాధ్యం అని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పేర్కొన్నారు. ఇండియన్ యోగ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ యోగ అసోసియేషన్ నిర్వహణలో ఈరోజు నుండి 29వ తేదీలలో జరుగనున్న జాతీయస్థాయి యోగాసన చాంపియన్‌షిప్ 2025- 26కు సంబంధించిన పోటీలను బాపట్ల జిల్లా బాపట్ల మండలం జిల్లెల్లమూడి గ్రామంలోని శ్రీ విశ్వజనని పరిషత్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్, బాపట్ల ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ సంయుక్తంగా జ్యోతి వెలిగించి ప్రారంభించారు.

జాతీయస్థాయి యోగా పోటీలకు హాజరయ్యేందుకు విచ్చేసిన నార్త్ ఇండియన్స్‌తో బాపట్ల సందడిగా మారింది. పశ్చిమ బెంగాల్, అస్సాం, మేఘాలయ, హర్యానా, ఢిల్లీ, మధ్యప్రదేశ్, త్రిపుర, మహారాష్ట్ర, జార్ఖండ్ , గుజరాత్ తదితర రాష్ట్రాల నుంచి యోగా పోటీలలో పాల్గొనడానికి సుమారు 16 రాష్ట్రాల నుంచి 600 మందికి పైగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఇండియన్ యోగ ఫెడరేషన్ అధ్యక్షులు బ్రిడ్జ్ భూషణ్ పురోహిత్, ప్రధాన కార్యదర్శి మిరేనాల్ చక్రబోర్తి ,కూన కృష్ణ దేవరాయలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యోగ అసోసియేషన్ చైర్మన్ కల్లం హరినాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అల్లాడి రవికుమార్, డాక్టర్ వి. మీనాకుమార్, విశ్వ జననీ పరిషత్ అధ్యక్షులు ఎం.దినకర్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ యోగ అసోసియేషన్ అధ్యక్షులు కలం హరినాథ్ రెడ్డి, వివేకా సర్వీస్ సొసైటీ కార్యదర్శి అంబటి మురళీకృష్ణ, ప్రముఖ ఆడిటర్ చాపల సుబ్రమణ్యం, డాక్టర్ బత్తుల శరత్ బోస్, పిన్ని బోయిన శ్రీమన్నారాయణ, శీలం శ్రీనివా సరావు తదితరులు పాల్గొని కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు.రాత్రి నుండి వివిధ రాష్ట్రాల నుంచి వస్తున్న యోగ క్రీడాకారు ను రైల్వే స్టేషన్ లో సాదరంగా స్వాగతం పలికి, ప్రత్యే క వాహనాలలో వీరిని విశ్వ జననీ పరిషత్ ప్రాంగణం వద్దకు తరలించారు. జిల్లెళ్ళమూడిలో వీరికి బస, వసతి, భోజనం తదితర ఏర్పాట్లను లయన్స్ క్లబ్ మాజీ అధ్యక లు శీలం శ్రీనివాస రావు, బాలినేడి హరిబాబు నాగరాజు పర్యవేక్షిస్తున్నారు.

# విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్, మైక్ సెట్ పంపిణీ

## -గ్రామ సర్పంచ్ మర్రి వంశీధర్ రెడ్డి



యాదాద్రి, డిసెంబర్ 27: చౌటుప్పల్ మండలంలోని మసీదుగూడెం గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మెరుగైన విద్యా కోసం అదనంగా నియమించిన విద్యా వాలంటీర్ కు తమ తల్లి మర్రి సరస్వతి దేవి జ్ఞాపకార్థం తన సొంత నిధులతో జీతంను అందజేస్తానని గ్రామ నూతన సర్పంచ్ మర్రి వంశీధర్ రెడ్డి తెలిపారు.

పాఠశాలలో ఈ రోజు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వాకిటి భూషణ్ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు మహేందర్ రెడ్డి 26 వేల రూపాయల వ్యయంతో పాఠశాల విద్యార్థులకు, అంగన్వాడీ కేంద్రం విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ తోపాటు, పాఠశాలకు మైక్ సెట్ ను సర్పంచ్ తో కలిసి విద్యార్థులకు అందజేశారు.

ఈ సందర్భంగా నూతన సర్పంచ్ వంశీధర్ రెడ్డి తో పాటు గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని, పాఠశాల అభివృద్ధికి ఆర్థికంగా సహకారం అందజేసిన వారిని మండల విద్యాధికారి కలిసి ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విశ్వరూపారెడ్డి మాట్లాడుతూ.. పాఠశాలలో పెయింటింగ్ వర్క్‌కు ఆర్థిక సహకారం అందజేసిన స్వర్గీయ మర్రి మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులకు, పాఠశాలకు వివిధ రూపాలలో ఆర్థిక సహకారం అందజేసిన గ్రామ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధిలో గ్రామస్తులందరూ భాగస్వాములు కావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పల్సం జయమ్మ, పలువురు వార్డు సభ్యులు, గ్రామ పెద్దలతో పాటు పాఠశాల ఉపాధ్యాయురాలు బి సుమతి, అంగన్వాడి టీచర్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళుతున్న ఎస్సైకి వీడ్కోలు

నిజామాబాదు, డిసెంబర్ 27: భీమ్‌గల్ ఎస్సై గా పని చేసి నిజామాబాదు ఫోర్త్ టౌన్ ఎస్సై గా బదిలీపై వెళుతున్న కే. సందీప్ కు ఘనంగా వీడ్కోలు పలికారు. సర్వ సమాజ్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్సై సందీప్ కి పూలమాల, శాలువా వేసి సత్కరించారు. ఎస్సై గా పని చేసిన కాలంలో సందీప్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.ఎక్కడ పని చేసినా ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా బదిలీపై వెళుతున్న ఎస్సై సందీప్ పై పూలు చల్లి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో సర్వసమాజ్ అధ్యక్షుడు నీలం రవి, బర్ల మోహన్, హరీష్, మహేందర్, పసుల నితీష్, రెహమాన్, చెప్పాల రాకేష్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# సిద్దిపేట జిల్లాలో బెంబేలెత్తిస్తోన్న పులి.. అందరూ అప్రమత్తంగా ఉండాలి : ఫారెస్ట్ అధికారి సందీప్ కుమార్

మెదక్, డిసెంబర్ 27: సిద్దిపేట జిల్లాలో పులి సంచారంతో జనం బిక్కుబిక్కుమంటున్నారు. మిరుదొడ్డి మండలం అందె, కొండాపూర్, తొగుట మండలం వరదరాజుపల్లి, గోవర్ధనగిరి ప్రాంతాల్లో పులి సంచరిస్తున్నట్టు అటవీ అధికారులు గుర్తించారు. పాద ముద్రల ఆధారంగా పులి సంచారాన్ని గమనించిన అధికారులు ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా రైతులు, పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

పులి సంచరిస్తున్న విషయం తెలియగానే ఈ ఊళ్లకు పక్కనే ఉన్న గోవర్ధనగిరి, ముత్యంపేట్, మిరుదొడ్డి మండలం అందె, కొండాపూర్ గ్రామస్తులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. పులి సంచరిస్తున్న ప్రాంతాల ప్రజలకు పులి సంచారంపైన ఫారెస్ట్ అధికారి నందీప్ కుమార్ మాట్లాడుతూ.. నిన్న ఇక్కడ పులి కాలి ముద్రలు కనిపిస్తున్నాయని సమాచారం వచ్చిందని.. దీంతో సిద్దిపేట రెంజ్ సిబ్బంది, మా సిబ్బంది అనుమానస్పదమైన స్థలాన్ని వెతకడం జరిగింది.

ఇది మన వరదరాజుపల్లి శివారులో ఒక పోలంలో అనుమానస్పదంగా పాదముద్రలు కనిపించాయి. నిన్న రాత్రి నుండి దర్యాప్తు చేయడం జరిగిందని.. దాని కదలికలు ఇక్కడే కనిపించాయని.. మేము మూడు టీంలుగా ఏర్పడి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయడం జరిగిందన్నారు. ఇక్కడి నుంచి సిద్దిపేట మండలం తోర్నాల గ్రామం దిక్కు పోయినట్టు ఉందని అక్కడ కుడా పాద ముద్రలు కనిపిస్తున్నాయని తెలిపారు. పులితో అందరూ జాగ్రత్తగా ఉండాలని రైతులు పొలాల కాడికి వెళ్లేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని తమ జీవాలను సాయం కాలం తమవెంటే ఇంటికి తీసుకరావాలని ఆయన చెప్పారు.

# సింగోటం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయాలి

మహబూబ్‌నగర్, డిసెంబర్ 27:మండలంలోని సింగపట్నంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వందల సంవత్సరాల చరిత్ర కలిగి లింగాకారంలో స్వయంభుగా వెలిసిన దేవస్థానానికి నిధులు కేటాయించాలని సింగోటం గ్రామ ఉపసర్పంచ్ తమటం సాయి కృష్ణ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

శనివారం ఆలయ ఆవరణంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం తరఫున సింగోటం(శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి నిధులు కేటాయిస్తే ఈ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. దేవస్థానానికి ఎదుట లక్ష్మీదేవి అమ్మవారి గుట్ట పై వెలసిన లక్ష్మీదేవమ్మ అమ్మవారు క్షేత్రాన్ని పర్యటక కేంద్రంగా, ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సింగోటం లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల జాతర సమీక్ష సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు ఆలయ అభివృద్ధిపై స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# పేదలకు కార్పొరేట్ వైద్యం..

## -ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య

## -ఏరియా హాస్పిటల్‌లో రూ.35 లక్షల అల్ట్రా సౌండ్ ల్యాబ్ ప్రారంభం

నందిగామ డిసెంబర్ 27: ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. పట్టణంలోని డీవీఆర్ ఏరియా హాస్పిటల్‌లో శనివారం రూ.35 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన నూతన అల్ట్రా సౌండ్ ల్యాబ్‌ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, హాస్పిటల్ కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, కూటమి నేతలు, వైద్యాధికారులతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఏడు ప్రభుత్వ ఆసుపత్రులకు అల్ట్రా సౌండ్ ల్యాబ్‌లను మంజూరు చేయగా అందులో నందిగామ డీవీఆర్ ఏరియా హాస్పిటల్ ఒకటిగా ఎంపిక కావడం ఆనందకరమని తెలిపారు. ఇందుకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అల్ట్రా సౌండ్ ల్యాబ్ ద్వారా గర్భిణులు, మహిళలు, పేద ప్రజలకు స్థానికంగానే కీలక వైద్య పరీక్షలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.

కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రజలకు అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. అనంతరం హాస్పిటల్ ఆవరణలో ఏర్పాటు చేసిన నూతన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ కమిటీ సభ్యులు, వైద్యులు, అధికారులు, కూటమి నేతలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాడి రైతులకు నూతన సంవత్సర కానుక

## కృష్ణ మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు..



విజయవాడ డిసెంబర్ 27: రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని కృష్ణ మిల్క్ యూనియన్ చైర్మన్ చాలసాని ఆంజనేయులు పేర్కొన్నారు.

కృష్ణా మిల్క్ యూనియన్ విజయవాడ ఫ్యాక్టరీ ఆవరణలో కృష్ణా మిల్క్ యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ఛైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ? రాష్ట్రంలో మేత కొరతను సమర్థవంతంగా పరిష్కరించాలనే లక్ష్యంతో, గ్రామీణ ప్రాంతాల్లో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కింద పశు గ్రాసం సాగును ప్రోత్సహిస్తూ, పశు గ్రాస క్షేత్రాలు, మేత నర్సరీల ఏర్పాటుకు హరిత గోపాలం పథకం ద్వారా కూటమి ప్రభుత్వం అనుమతి మంజూరు చేయడం హర్షణీయమని తెలిపారు.

ఈ కీలక నిర్ణయానికి అనుమతి మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకి, ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణ తేజ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ నిర్ణయం కూటమి ప్రభుత్వం పాడి రైతులకు అందించిన నూతన సంవత్సరపు కానుకగా అభివర్ణించారు. సమితి పాలకవర్గ సమావేశంలో, ఈ పథకాన్ని మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగిందని తెలిపారు.

పశు గ్రాస క్షేత్రాలు, పశు గ్రాస నర్సరీల ఏర్పాటుకు ఎంజి ఎన్ఆర్ఇజిఎస్ పథకం కింద ఆర్థిక ప్రోత్సాహం లభిస్తుందన్నారు. పశు గ్రాస క్షేత్రాలు, పశు గ్రాస నర్సరీల ఏర్పాటుతో సంవత్సరమంతా పశు గ్రాస అందుబాటులో ఉంటుంది? తద్వారా, పాడి పశువుల ఉత్పాదకత పెరిగి, పాడి రైతుల ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు.

మహిళలకు పశు గ్రాస సాగు ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి అవకాశాలు కలుగుతాయన్నారు. రైతులు పశు గ్రాసాన్ని మామిడి, పామ్ ఆయిల్ తోటల్లో అంతర పంటగా సాగు చేసి అదనపు ఆదాయం పొందే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వ స్థలాలు, కమ్యూనిటీ స్థలాలు , దేవాదాయ భూములలో గడ్డి పెంచుకొనే వేసులబాటు ఉంటుందన్నారు.

పశువుల హాస్టల్స్ స్థాపనకు ప్రోత్సాహం ఇవ్వడం రైతుల సంక్షేమం అభివృద్ధి పట్ల కూటమి ప్రభుత్వ నిబద్ధతకు స్పష్టమైన నిదర్శనమని తెలిపారు. కృష్ణా మిల్క్ యూనియన్ పరిధిలోని పాడి రైతులకు మేలైన పశు గ్రాస విత్తనాలు, కనుపులు అందించి వారిని పశు గ్రాస క్షేత్రాలు, మేత నర్సరీల ఏర్పాటుకు ప్రోత్సహించి, ఈ హరిత గోపాలం పథకానికి యూనియన్ తమ వంతు సహకారం అందిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమం లో మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర బాబు, కృష్ణా మిల్క్ యూనియన్ పాలక వర్గ సభ్యులు, ట్రస్ట్ సభ్యులు ఫీడ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కక్షి దారులకు సత్వర న్యాయం , రాజ్యాంగ హక్కులు కల్పించాలి : జస్టిస్ ఎన్.వి.శ్రావణ్ కుమార్



మహబూబ్‌నగర్, డిసెంబర్ 27: కక్షిదారులకు సత్వర న్యాయం అందాలని,రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిరక్షణ కు కృషి చేయాలని న్యాయ వాదులు, న్యాయ మూర్తులను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, మహబూబ్ నగర్ జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ ఎన్.వి.శ్రావణ్ కుమార్ అన్నారు.

మహబూబ్ నగర్‌జిల్లా కేంద్రంలో రూ. 81 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నూతన కోర్టు భవన సముదాయానికి హైకోర్ట్ న్యాయ మూర్తులు జస్టిస్ కె. లక్ష్మణ్, జస్టిస్ బి. విజయ్ సేన్ రెడ్డి, జస్టిస్ టి.మాధవి, జస్టిస్ నందికొండ నర్సింగరావు లతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో జస్టిస్ ఎన్.వి.శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న కోర్టు భవనం 2 ఎకరాల 5 గుంటల స్థలంలో సరిపోని విధంగా ఉందని,నూతన కోర్టు భవన సముదాయం విశాలంగా నిర్మించాలని ప్రభుత్వం 14 నవంబర్ 2024 లో ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు.

మహబూబ్ నగర్ జిల్లాకు భౌగోళికంగా, పరిపాలన పరంగా ప్రాముఖ్యత ఉందని,వ్యవసాయం జీవనోపాధి గా, పట్టణీకరణ తో అభివృద్ధి చెందుతున్న జిల్లా అని పేర్కొన్నారు. నూతన కోర్టు భవన సముదాయంతో కోర్టు కు వచ్చే కక్షి దారులకు సత్వర న్యాయం లభించాలని, ఈ దిశగా న్యాయవాదులు, న్యాయ మూర్తులు సమర్థవంతంగా పని చేయాలని అన్నారు.నవంబర్ 30 నాటికి మహబూబ్ నగర్ లో 18, 446 కేసులు పెండింగ్ లో నున్నట్లు తెలిపారు.మౌలిక సదుపాయాలు కల్పన తో కోర్టులో పెండింగ్ కేసులు తగ్గించే విధంగా న్యాయవాదులు కృషి చేయాలని అన్నారు.

జిల్లాలో కలెక్టర్, ఎస్పీ, ప్రధాన న్యాయ మూర్తిగా మహిళలు ఉండడం గొప్ప విషయమని పేర్కొన్నారు. మధ్యవర్తిత్వం ద్వారా కేసులు తగ్గించుకోవాలి. న్యాయవాదులు,కమ్యూనిటీ పెద్దలకు మధ్యవర్తిత్వం శిక్షణ నిస్తున్నట్లు తెలిపారు. కేసులు పెండింగ్ సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉంటే ప్రజలు వ్యవస్థ పై విశ్వాసం కోల్పోతారని తెలిపారు . సమావేశంలో ప్రిన్సిపల్ అండ్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి ఎన్.ప్రేమలత, కలెక్టర్ విజయేందిర బోయి,ఎస్.పి.డి.జానకి, అదనపు సొలిసిటర్ జనరల్ నరసింహ శర్మ, డిప్యూటీ సొలిసిటర్ జనరల్ భుజంగ రావు, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, మహబూబ్ నగర్ బార్ అసోసియేషన్ చైర్మన్ అనంత రెడ్డి, ప్రధాన కార్య దర్శి శ్రీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే అధికారులు..

## -కూటమి పాలనలో నేరుగా ప్రజాప్రతినిధులు

## -ప్రజా దర్బార్‌లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

## -ప్రజా సమస్యలపై స్పందన

అమరావతి, డిసెంబర్ 27:పట్టణం 16వ వార్డు దుర్గా నగర్‌లో ఈ రోజు నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మున్సిపల్ చైర్మన్ మండవ కృష్ణకుమారి, వార్డు కౌన్సిలర్లు అధికారులు, కూటమి నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేరుగా ప్రజల నుంచి వినతులను స్వీకరించి వారి సమస్యలను శ్రద్ధగా విన్నారు. ప్రజా దర్బార్‌లో అందిన ప్రతి వినతిని ఆన్‌లైన్ చేయడం జరుగుతుందని, తద్వారా ప్రతి సమస్యపై పారదర్శకంగా పరిష్కార చర్యలు చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు. కూటమి పాలనలో ప్రజల వద్దకే అధికారులు వచ్చి సమస్యలు పరిష్కరించే విధానం అమలులో ఉందని, ఇది ప్రజాస్వామ్యానికి నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నందిగామ మున్సిపల్ పరిధిలో కూటమి ప్రభుత్వ హయాంలో ఐదు కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగా 16వ వార్డులోనే 20 లక్షల రూపాయల వ్యయంతో రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు.

